సిఎం ప్రైజ్ మనీ కప్ ద్వారా క్రీడలకు ప్రోత్సాహం

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి
స్థాయి బ్యాడ్మింటెన్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-విజయనగరం: సిఎం ప్రైజ్ మనీ కప్ ద్వారా, ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహనరెడ్డి క్రీడలకు ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తున్నారని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ప్రైజ్ మనీ కోసం ప్రభుత్వం రూ.50లక్షలను కేటాయించినట్లు తెలిపారు. జోనల్‌స్థాయి సిఎం ప్రైజ్‌మనీ కప్ బ్యాడ్మింటెన్ పోటీలను స్థానిక డిఎస్ఏ ఇండోర్ స్టేడియంలో, గురువారం కోలగట్ల ప్రారం భించారు. క్రీడాకారుల వందనాన్ని స్వీకరించారు. ఈ పోటీల్లో విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, అనకాపల్లి, పాడేరు తదితర జిల్లాల క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. క్రీడా పోటీలను ప్రారం భిస్తున్నట్లు ప్రకటించిన అనంతరం కోలగట్ల మాట్లాడుతూ, ప్రభుత్వం క్రీడా రంగానికి అత్యధిక ప్రాధాన్యత నిస్తోంద న్నారు. సిఎం ప్రైజ్‌మనీ కప్ ద్వారా కబడ్డీ, బ్యాడ్మింటెన్, క్రికెట్, వాలీబాల్ క్రీడల్లో జిల్లా స్థాయి, జోనల్ స్థాయి, రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తమ ప్రతిభను నిరూపించుకోడానికి ఇదిరాష్ట్రంలోని క్రీడాకారులకు సువర్ణావకశామని పేర్కొన్నారు. క్రీడలతో శారీరక ధారుఢ్యంతోపాటు, మానసిక వికాశం కూడా కలుగుతుందని చెప్పారు. క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం తోపాటు, ఉద్యోగాల్లో క్రీడాకారుల కోటాలను కూడా భర్తీ చేస్తూ, క్రీడాప్రతిభ ఉన్నవారికి అన్ని రకాలుగా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. క్రీడాకారులు గెలుపోటములకు అతీతంగా క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభను చూపించి, జిల్లాకు, మన జోన్‌కు మంచిపేరు తేవాలని కోలగట్ల ఆకాంక్షించారు. జగనన్న క్రీడా సంబరాల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో చీఫ్ కోచ్ అప్పలనాయుడు, విజయనగరం బ్యాడ్మింటెన్ అసోసియేషన్ కార్యదర్శి కుసుమ బచ్చన్, సిటీ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ విఎస్ ప్రసాద్, క్రీడా సంఘాల నాయకులు ఎంబికె, రమణ, శ్రీను, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బాడ్మింటన్ ఆడుతున్న కోలగట్ల

జామి మీదుగా రైల్వేకారిడార్ ఖరారు..?

సర్వేకు జిల్లా యంత్రాంగం సన్నద్ధం..!

విశాలాంధ్ర-జామి : విశాఖనుంచి రాయపూర్‌కు ఇప్పటికే గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణం జరుగుతోంది. అలాగే రహదారికి సమీపంలోనే రైల్వే కారిడార్‌ను ఏర్పాటు చేసేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈమేరకు కారిడార్‌కు అవసరమైన భూసేకరణ రూట్ మ్యాప్ గూగుల్‌లో కనిపించడంతో నష్టపోతున్న రైతులు తీవ్ర ఆందోళన చెందారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు జామికి చెందిన రైతులు వినతి పత్రాలను అందజేసారు. అయితే రైల్వేకారిడార్ రావడం ఖాయమని అవసరమైన రైతులు ల్యాండ్ కన్వర్షన్ చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈనేపథ్యంలో రైల్వేకారిడార్‌కు సంభందించిన సర్వే చేయాలని జిల్లా అధికారులకు ఉన్నతాధికారులనుంచి ఆదేశాలు వచ్చినట్లుగా తెలిసింది. ఇప్పటికే మట్టి నమూనా పరీక్షలు చేసిన ప్రాంతాన్ని దాదాపుగా ఖరారు చేసినట్లుగా సమాచారం. త్వరలోనే సర్వే బృందం రంగంలోకి దిగుతుందని తెలిసింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వాస్తవానికి ఏమేరకు భూసేకరణ జరుగుతుందో ఇప్పటి వరకు ఎవరికీ తెలియకపోవడంతో చాలామంది కన్వర్షన్‌కు ముందుకు రాలేదు. కొందరు భయపడి తమ భూములకు కన్వర్షన్ చేయించుకున్నారు.

నల్లబిల్లిలో చురుగ్గా ఇంటింటి కొళాయి పనులు

రూ.7.50 లక్షల నిధులతో పైపులైనులు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని నల్లబిల్లి పంచాయితీ శివారు చలుమూరి వానిపాలెం, వారాది కొంపలలో ఇంటింటి కొళాయి పనులు చురుగ్గా సాగుతున్నాయి. జలజీవన మిషన్‌లో భాగంగా ప్రభుత్వం ప్రతీ ఇంటికి కొళాయి ద్వారా నీరు అందించాలని సదుద్దేశంతో ఈ పనులు చేపట్టగా చలుమూరివాని పాలెం గ్రామానికి రూ.4 లక్షలు,వారాది కొంపలకు రూ.3.50 లక్షల నిధులు మంజూరు కాగా గుత్తేదారు జి.రమణ జేసిబితో పైపులు వేసెందుకు కాలువలు తవ్విస్తున్నారు.కాగా మరో వారం రోజుల్లో ఈ ఇంటింటి కొళాయి పనులు పూర్తి చేస్తామని అన్నారు.

రాష్ట్ర స్థాయి బంగారు పతకాలు సాధించిన శ్రీ రామ్ జూనియర్ కాలేజీ విద్యార్థులు

విశాలాంధ్ర-గరివిడి : ఈనెల 4 ,5న చిత్తూరు జిల్లా రేనుగుంట లో జరిగిన స్కూల్ గేమ్స్ అండర్ 19 కుస్తీ పోటీలలో శ్రీరామ్ జూనియర్ కాలేజ్-గరివిడి విద్యార్థులు వి లావణ్య, వి మురళి కృష్ణ బంగారు పతకం సాధించి, విజయనగరం జిల్లా ప్రతిభను చాటి హర్యానా లోజరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు, క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను సెక్రటరీ & కరెస్పాండంట్ శ్రీ టి కమల కరరావు, అడ్వైసర్ బి రవి కాలేజ్ ప్రిన్సిపాల్ మజ్జి భాస్కరరావు,పి డి బి శ్రీనివాసరావు మరియు సిబ్బంది అభినందించారు.

పట్టణంలో "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి

విశాలాంధ్ర-కొత్తవలస: ఎస్.కోట నియోజకవర్గ ఇంచార్జ్, మాజి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆదేశాలు మేరకు పట్టణంలోని 4వ, వార్డులో "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం నిర్వహించినట్లు మండల కమిటీ ప్రధాన కార్యదర్శి కనకాల శివ తెలిపారు. విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ బి.సి. ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నట్లు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన గురించి వివరించినట్లు తెలిపారు. దీనిలో అయ్యరక సాధికారిక సమితి అధ్యక్షుడు బంగారు రమేష్, నియోజకవర్గ బి.సి ప్రధాన కార్యదర్శి అమరపల్లి శ్రీను, గ్రామ కమిటీ ప్రధా కార్యదర్శి కర్రి సూర్యనారాయణ, ప్రసాద్, పూర్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైన్స్ షాప్ లో ఉద్యోగం చేస్తున్న వారికి గౌరవ వేతనం పెంపుపై హర్షం

విశాలాంధ్ర-చీపురుపల్లి: మండలం, చీపురుపల్లి పట్టణం మండల ప్రజా పరిషత్ కార్యాలయం దగ్గర ఉన్న దిగంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద చీపురుపల్లి నియోజకవర్గం వైన్స్ షాప్ లో ఉద్యోగం చేస్తున్న సూపర్వైజర్, షెల్స్ మెన్ జీతం (గౌరవ వేతనం) ఈ నెల నుండి సుమారు రూ.3000/ పెంచిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వారంతా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, యువనాయకులు బెల్లాన వంశీకృష్ణ, స్థానిక సర్పంచ్ మంగళగిరి సుధారాణితో కలిసి వైస్సార్ విగ్రహంనకు పువ్వులు దండలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చిత్రపటం నకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వైన్స్ సూపర్ వైజర్ పేకాపు ప్రసాద్, శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం చైర్మన్ ఇప్పిలి సూర్యప్రకాష్ (గోవిందా), టెలికామ్ డైరక్టర్ ఇప్పిలి తిరుమల, ఎంపీటీసీ గెరిడి రామదాసు, కోరుకొండ దాలయ్య, ప్రభాత్ కుమార్, మజ్జి శంకర్, మీసాల సీతారాం, నియోజకవర్గం చీపురుపల్లి-మెరకముడిదాం, గరివిడి, గుర్ల వైన్ సూపర్ వైజ్ లు, సేల్స్ మా పాల్గొన్నారు.

సీతం కళాశాలలో ముగిసిన అమెజాన్ వెబ్ సర్వీసెస్ - క్లౌడ్ కంప్యూటింగ్ వర్క్‌షాప్

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: సీతం ఇంజినీరింగ్ కళాశాలలో గత వారం రోజుల నుండి జరుగుతున్న అమెజాన్ వెబ్ సర్వీసెస్-క్లౌడ్ కంప్యూటింగ్ వర్క్ షాప్ వర్క్ షాప్ గురువారం తో ముగిసింది. సీతం కాలేజ్ మరియు ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ కార్పొరేషన్ మధ్య ఉన్న ఒప్పందం మేరకు ఈ వర్క్ షాప్ ని సీతం కాలేజ్ లో నిర్వహించారు. శిక్షకులు వి అనిల్ కుమార్ ఈ వారం రోజుల పరిధిలో విద్యార్థులకు "అమెజాన్ వెబ్ సర్వీసెస్-క్లౌడ్ కంప్యూటింగ్"ని బోధించారు. ఈ సందర్భంగా శిక్షకులు మాట్లాడుతూ విద్యార్థులు నేర్చుకున్న దానిని తరచూ సాధన చెయ్యడం వల్ల ఎంతో అభివృద్ధి సాధిస్తారని, విద్యార్థుల అభివృద్ధికి సీతం మేనేజ్ మెంట్ ఎంతో కృషి చేస్తున్నారని తెలియజేశారు. విద్యార్థులు నైపుణ్యం కనపరిచి అమెజాన్ వెబ్ సర్వీస్ క్లోడ్ కంప్యూటింగ్‌లో స్పేస్ కల్పించడం చేసి చూపించి శిక్షకుల అభినందనలు పొందేరు. విద్యార్థులు శిక్షకులను, సీతం మానేజ్మెంట్ ను ఎంతగానో అభినందించారు. ఇలాంటి శిక్షణల వల్ల ఎంతో అభివృద్ధి సాధించగలమని హర్షం వ్యక్తం చేసేరు. మెరుగైన నైపుణ్యం కనపరిచిన విద్యార్థి ఋషి ని సీతం మేనేజమెంట్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సీతం మేనేజ్ మెంట్ శిక్షకులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ టి.డి.వి.ఏ నాయుడు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.వి.రామ్మూర్తి, కళాశాల సంచాలకులు డాక్టర్ మజ్జి. శశి భూషణ రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల అనర్ధాలపై అవగాహన

విశాలాంధ్ర-గంట్యాడ: లక్కీ దాంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరకవలసపాటు మండలంలో వివిధ గ్రామాలలో లింగాదారిత వివక్షతకు వ్యతిరేకంగా జాతీయ ప్రచారంలో భాగంగా బాల్యవివాహాలు అనే అంశంపై వైయస్సార్ క్రాంతి పదంవెలుగు ఏపీఎం శ్రీనివాస్ అవగాహన కల్గించారు. కార్యక్రమంలో బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు జెండర్ పై వాటి ప్రభావం సంబంధిత చట్టాలు పిల్లల కోసము వివిధ ప్రభుత్వ పథకాలు బాల్య వివాహాల నివారణ చర్యలు మొదలగు అంశాలపై పాఠశాలల విద్యార్థులకు,స్వయం సహాయక సంఘ సభ్యులకు అవగాహన కల్పించడంతోపాటు ర్యాలీలు ప్రతిజ్ఞలు చేయించారు. ఈ కార్యక్రమంలో లకడం జెడ్పీ హెచ్ఎం చిన్నమనాయుడు తో పాటు ఉపాధ్యాయులు సీసీలు చినబాబు అచ్చమ్మ నాయుడు ముత్యాల నాయుడు గౌరీ దేవుడమ్మ వాసు పాల్గొన్నారు.

డ్రగ్స్ ఆంధ్రప్రదేశ్ గా మార్చిన ఘనత వైసీపీదే : టీడీపీ ఎద్దేవా

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: టీడిపి హయంలో అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ గా ఉన్న రాష్ట్రాన్ని వైసీపి ప్రభుత్వ హయాంలో డ్రగ్స్ ఆంధ్రప్రదేశ్ గా మార్చారని తెలుగు యువత నాయకులు ఆరోపించారు. యువతకు ఉద్యోగాలి వ్వకుండా డ్రగ్స్ కు బానిసలను చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ మేరకు అశోక్ బంగ్లాలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు వేమలి చైతన్య బాబు మాట్లాడుతూఅత్యధిక శాతం గంజాయి రవాణా ఆంధ్రప్రదేశ్ నుండే జరుగుతున్నా సీఎం జగన్ ఎందుకు నియంత్రించడం లేదో సమాధానం చెప్పాలన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో వైసిపి విఫలం అవ్వడంవల్లె యువత తప్పుడు మార్గంలో పయనిస్తున్నారని దుయ్యబట్టారు . రాష్ట్రంలో డ్రగ్స్ ను రూపు మాపెలా తెలుగు యువత ఆధ్వర్యంలో ఈ నెల 14 న పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ప్రజలలో అవగాహన కల్పిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు గంటా రవి, పొగిరి పైడ్రాజు, పలువురు తెలుగు యువత నాయకులు కూడా పాల్గొన్నారు.

ఘనంగా బీసీ గర్జన విజయవంతం : ఎమ్మెల్యే అప్పలనర్సయ్య

విశాలాంధ్ర-గజపతినగరం: బీసీ గర్జన విజయవంతం అయిందని గజపతినగరం ఎమ్మెల్యే అప్పల నరసయ్య అన్నారు. గురువారం వైసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు వెన్నెముకగా గుర్తించింది జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు లక్ష అరవై మూడు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే వాటిలో రూ. 86 వేల కోట్లు బీసీలకు చెందిన వారి అకౌంట్లో జమ జరిగిందన్నారు. బీసీ గర్జన సభను విజయవంతం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలి యజేశారు. జాతీయ రహదారి విస్తరణ పనుల్లో ఇటువంటి పక్షపాతం చేయలేదన్నారు. వ్యాపారాలతో ముందుగా మాట్లాడి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. టీడీపీ రాజకీయ లబ్ధి కోసం నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. బైపాస్ రోడ్డు తనకు చెందిన నాలుగు సెంట్లు భూమి కోల్పోయినట్లు చెప్పారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యాలనాయుడు వైసిపి నాయకులు త్రినాధరావు, కరణం ఆదినారాయణ, మండల సురేష్, సామంతుల పైడ్రాజు పాల్గొన్నారు.

6వ సర్వసభ్య సమావేశంలో బడ్జెట్ ఆమోదం

-టీడీపీ ప్రతినిధులు గైర్హాజరు - 6వ సర్వసభ్య సమావేశంలో బడ్జెట్ ఆమోదం

విశాలాంధ్ర-భోగాపురం: ప్రజాప్రతినిధులు అందరు వారు ప్రాతినిధ్యం వహించిన ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే తమకు తెలియజేయాలని ఎంపీపీ ఉప్పాడ అనూష రెడ్డి సూచించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 6వ సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఉప్పాడ అనూష రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశంలో మండలంలో దాదాపు అన్ని శాఖల ప్రతినిధులు పాల్గొని క్షుణ్ణంగా తమ శాఖల గురించి తెలియజేశారు. ప్రజా ప్రతినిధులు లేవ నెత్తిన సమస్యలు త్వరగా పరిష్కరించాలని ఎంపిపి అధికారులను ఆదేశించారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందజేయాలని జెడ్పిటిసి మంజులత తెలిపారు. వచ్చిన ప్రతి సమస్యను ఎమ్మెల్యే బొడ్డుగొండ అప్పలనాయుడు, జడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు సహకారంతో పరిష్కరిస్తామని జెడ్పిటిసి సలహాదారు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. హౌసింగ్ డైరెక్టర్ ఉప్పాడ శివారెడ్డి అన్ని శాఖల అధికారులకు సమగ్రమైన సలహాలు, చూచనలు చేశారు. జాతీయ స్థాయిలో పోలిపల్లి ఆరోగ్య కేంద్ర అవార్డు సాధించిపెట్టిన డాక్టర్ తిరుపతి స్వామికి అభినందనలు తెలిపారు. 2022-23 సవరణ బడ్జెట్, అంచనా బడ్జెట్ ను ఎంపిడిఓ బంగారయ్య చదివి వినిపించగా సభకు హాజరైన ప్రతినిధులు ఆమోదించారు. మండల బడ్జెట్ ప్రవేశ పెడుతున్న ఈ కీలక సర్వసభ్య సమావేశానికి టిడిపి ప్రజా ప్రతినిధులు గైరహాజరావటం చర్చ నీయాంశం అయింది. వైస్ ఎంపీలు రావాడ బాబు, పడాల సత్యవతి, ఎంపీడీఓ దాసరి బంగారయ్య, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జనపాల శివకు సన్మానం

విశాలాంధ్ర-పూసపాటి రేగ: మండల కేంద్రంలో నెల్లిమర్ల నియోజకవర్గం పూసపాటిరేగ మండలం జనసేన పార్టీ మండలం అధ్యక్షుడు జలపారి అప్పుడుదొం(శివ) నియ మితులైన సందర్భంగా స్థానిక జనసేన పార్టీ సభ్యు లంతా మండల పార్టీ అధ్యక్షుడు అయిన శివను సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పార్టీ ని మరింత ప్రజలు లోకి తీసుకుని వెళ్తానని, స్థానిక సమస్యలపై పోరాటం చేసి, కార్యకర్తలు, ను, కలుపుకుని వెళ్తానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర కోర్డినేటర్, తుమ్మి లక్ష్మీరాజ్, నియోజకవర్గ సీనియర్ నాయకులు బూర్లే విజయ శంకర్,రాష్ట్ర మత్స్య కారవిభాగం కారి అప్పలరాజు, బలబద్రుని జానకిరామ్, దుక్క అప్పలరాజు, మాదేటి ఈశ్వరరావు,లెంక సురేష్ బూర సతీష్, పిన్నింటి అప్పలనాయుడు,రమేష్, ప్రమోద్,పవన్,కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

కొట్టాం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: జిల్లా వైద్యాధికారి ఎస్.వి. రమణకుమారి ఎస్. కోట మండలం, కొట్టాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఆకస్మిక సందర్శనలో భాగంగా ఆసుపత్రిలో గల రిజిస్టర్లు, ఆరోగ్య సిబ్బంది పనితీరు, వసతులపై ఆరా తీశారు. సిబ్బందికి తగు సలహాలు సూచనలు చేశారు. సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్శన లో వైద్యాధికారి జి.లావణ్య, సిబ్బంది పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం

వైఎస్ఆర్ గ్రామ ఆరోగ్య ఆసుపత్రి భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం : రాష్ట్ర స్థాయి అధికారులు ఆరోగ్యం, పట్టాల పంపిణీ, నాడు-నేడు, భవనాల నిర్మాణం, నరేగా పనులు, ఎంపి ఎఫ్.సి (మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్స్) గోడౌన్ల నిర్మాణం అంశాలపై జిల్లా కలెక్టర్లు సంబంధిత శాఖల జిల్లా అధికారులతో గురువారం విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంటి కృష్ణబాబు, కమీషనరు జె. నివాస్ సమీక్ష నిర్వహిస్తూ వైఎస్ఆర్ గ్రామ ఆరోగ్య ఆసుపత్రి భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. యుక్తవయస్సు బాలికలు, గర్భిణీలలో రక్తహీనత రాకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మందులు అందించాలన్నారు. శిశువులలో బరువు తక్కువ ఉన్నవారిని గుర్తించి వారికి పౌష్టికాహారం, మందులు అందించాలన్నారు. విద్యాశాఖ కమీషనరు సురేష్ కుమార్ పాఠశాలలు, నాడు నేడు పనులకు సంబంధించి సమీక్ష నిర్వహిస్తూ ఫేజ్ 3లో మంజూరైన పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు బూట్లు, యూనిఫారం కొలతలను నిర్దేశించిన నమూనాలో సేకరించి, సంబంధిత యాప్ నందు నమోదు చేయాలన్నారు. జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష (రీ సర్వే) లో భాగంగా మ్యుటేషన్ల పనులు వేగవంతం చేయాలని సిసిఎల్ఎ కమీషనర్ సాయిప్రసాద్ ఆదేశించారు. జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష (రీ సర్వే) ప్రగతిపై వివిధ జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా భూపరిపాలన కమీషనర్ సాయిప్రసాద్ మాట్లాడుతూ మ్యుటేషన్లు, పట్టాలకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని పేర్కొన్నారు. రీ సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలన్నారు. వివాదాలు లేని భూరికార్డుల రూపకల్పనకు ప్రభుత్వం ఆధునిక పరిజ్ఞానంతో భూసర్వే పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, అధికారులందరూ సమన్వయంతో పనిచేసి గడువులోపల రీసర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ కమీషనరు గిరిజా శంకర్ నిర్మాణంలో గల భవనాల నిర్మాణ పనులు పురోగతి, నరేగా పనులు, శానిటేషన్ పనులపై సమీక్ష నిర్వహించారు. సహకార శాఖ కమీషనర్ అహ్మద్ బాబు సమీక్ష నిర్వహిస్తూ రాష్ట్రంలో ఫేజ్ - 3 క్రింద నిర్మించనున్న ఎంపి ఎఫ్.సి (మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్స్) గోడౌన్ల లక్ష్యాలను సాధించాలని సంయుక్త కలెక్టర్లను ఆదేశించారు. స్థల సేకరణలో సమస్యలుంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని, కొత్త జిల్లాల్లో నిర్మించబోయే బిఎంసి, ఎఎంసి యూనిట్లకు సంబంధించిన స్థలాలను కూడా గుర్తించి వివరాలను సాధ్యమైనంత త్వరగా సమర్పించాలని ఆదేశించారు. జిల్లాల నుండి వచ్చే సమాచారాన్ని అనుసరించి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ జిల్లాలో జరుగుచున్న పనుల పురోగతి, లక్ష్యాల సాధన గురించి ఉన్నతాధికారులకు వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టరు ఒ. ఆనంద్, పోజెక్టు అదికారి పి. విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, డిఆర్ డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా. ఎంవిజి కృష్ణాజి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. రఘురాం, జిల్లా విద్యాశాఖ అధికారి డా. ఎస్.డివి రమణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి. చిట్టి బాబు, జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి జి. వరహాలు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ

ఈ దేశ భవిష్యత్తు విద్యార్థులే....

- అదనపు తరగతి గదులు ప్రారంభం..
- మహిళ వసతిగృహమునకు శంకుస్థాపం..
- ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర

విశాలాంధ్ర-సాలూరు టౌన్ : ఈ దేశ భవిష్యత్తు చదువుకున్న విద్యార్థి చేతిలో ఉంటుంది అని ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర పేర్కొన్నారు. గురువారం సాలూరు పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవం మరియు మహిళా వసతి గృహమునకు శంకుస్థాపన, కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రివర్యులు పీడిక రాజన్నదొర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఆయన చేతుల మీదుగా శంకుస్థాపం,ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ విద్యార్థులే రేపటి భవిష్యత్తు తరాలకు దిక్సూచిగా ఉండాలి అని అన్నారు.అప్పటిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మించడానికి ఎంతోమంది కృషి చేశారు.4 కోట్ల రూపాయలు ప్రభుత్వ కళాశాలకు రోసా నిధులు మంజూరు.ఇందులో 2 కోట్ల 80 లక్షలు నిధులు అదరపు తరగతి గదులకు మహిళా వసతిగృహముకు ఉపయోగించడం జరిగింది.మిగతా నిధులతో కళాశాల కు ఫర్నిచర్, కంప్యూటర్స్ మిగత మౌలిక వసతులు ఉపయోగించడం జరుగుతుంది అని తెలియజేశారు అంతేకాకుండా మీకు అదనంగా పీజీ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో విద్యార్థులకు అధిక ప్రాధాన్యత జగన్ ప్రభుత్వం ఇస్తుంది. కార్పొరేట్ దీటుగా ప్రభుత్వ పాఠశాలలు,ప్రభుత్వ కళాశాలలు నూతన వరవడి తీసుకొచ్చారు అని తెలియజేశారు.జగనన్న ప్రభుత్వం మీ కుటుంబంలో ముగ్గురు చదివితే ముగ్గురికి కూడా విద్యా జీవన్ పథకానికి అర్హులు చేశారు అని అన్నారు.సాలూరు,ఎస్.కోట మాత్రమే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి.మీ కళాశాలకు సిసి రోడ్,బాయ్స్ టాయిలెట్స్,అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తామని తెలియజేశారు.మహిళలు దూర ప్రాంతాల నుంచి వస్తున్నారు అని వారికి సమయానికి బస్సులు ఉండకపోవడంతో మహిళలు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో మన డిగ్రీ కళాశాల నందు 3 కోట్ల 60 లక్షల రోసా నిధులతో హాస్టల్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలియజేశారు.ప్రతి ఒక్కరూ హాస్టల్లో ఉండి చదువుకోవాలని అన్నారు. అలాగే ప్రస్తుతం ఉన్న యువత ఏ విషయంలో కూడా సరైన నిర్ణయం తీసుకోవట్లేదని తొందరపాటుతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.మీ తల్లిదండ్రులు,మీ ఉపాధ్యాయులు, విద్యార్థుల మీద ఎన్నో ఆశలు పెట్టుకుంటున్నారని అలాంటి వారి ఆశలు భంగం కలగకుండా మీరే ఆలోచించి ఆచి చూచి ఈ సమాజం లో అడుగు వేస్తూ ధైర్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు. కాబట్టి ప్రభుత్వం అన్ని విధాలుగా విద్యార్థుల అండగా ఉంటుంది.విద్యార్థిని, విద్యార్థులు ఆట,పాట లో కాకుండా చదువులో కూడా ముందు స్థానంలో ఉండాలి.మీ కళాశాలను మీరే పరిశుభ్రంగా, ఆహ్లాదకరమైన,వాతావరణంలో ఉంచాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ,ఆర్ జె టి శ్రీ కృష్ణ, ప్రిన్సిపల్ రాధాకృష్ణ, వైస్ చైర్ పర్సన్ వంగపండు అప్పలనాయుడు,కో అర్బన్ బ్యాంక్ చైర్మన్ జరజాపు ఈశ్వరరావు, వైకాపా పట్టణ నాయకులు జరజాపు సూర్యనారాయణ,రాపాక మాధవరావు కౌన్సిలర్, లింగాల సింహాచలం కౌన్సిలర్, కళాశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

పనిప్రదేశాల్లో మహిళలపై వేధింపులకు పాల్పడితే కఠినచర్యలు

ఐసిడిఎస్ పిఓ సుగుణ కుమారి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: పనిప్రదేశాలలో మహిళ లపై జరిగే వేధింపులను నిరోధిం చాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి జి. సుగుణ కుమారి పిలుపుని చ్చారు. గురువారం పెద్ద బండపల్లి గ్రామంలోని ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలోని సూపర్వైజర్ బంగా రమ్మ ఆధ్వర్యంలో పనిప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులు, నివారణ, నిషేదం, సంస్కరణలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిఓ సుగుణ కుమారి మాట్లాడుతూ భారత రాజ్యాంగం లింగభేదం లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించిదని, పనిప్రదేశాలలో మహిళలను వేదించ కూడదని, వారిపై వేదింపులకు పాల్పడితే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు పనిప్రదేశాలలో మహిళలకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పురుషు లతో పాటుగా స్త్రీలకు సమానవేతనం యివ్వాలని తెలిపారు. పనిప్రదేశాలలో మహిళలకు లైంగిక వేదింపులనుండి రక్షణ పొందేందుకు ప్రభుత్వం పనిప్రదేశాలలో వేదింపుల నిరోధక చట్టం తీసుకువచ్చిందని, ఎవరైనా మహిళలపై లైంగిక వేదింపులకు పాల్పడితే వెంటనే మహిళా శిశు సంక్షేమ అధికారులకు పిర్యాదు చేయాలన్నారు. వేదింపుల జరుగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పెద్ద బండపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ గౌరీ, అంగన్వాడి వర్కర్లు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నాటుసారా, గంజాయి రవాణా అరికట్టేందుకు ప్రత్యేక చెక్ పోస్టులుఏర్పాటు : డిఐజి హరికృష్ణ

విశాలాంధ్ర-పార్వతీపురం/పట్టణం: విశాఖపట్టణం రేంజ్ పరిదిలో నాటుసారా, గంజాయి ఉండే ప్రాంతాల్లో రవాణా అరికట్టేందుకు ప్రత్యేక చెక్ పోస్టులను ఏర్పాటుచేయడం జరిగిందని, నిర్మూలన చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని విశాఖపట్టణం డిఐజి ఆఫ్ పోలీస్ ఎస్.హరికృష్ణ తెలిపారు.గురువారం ఆయన పార్వతీపురం మన్యంజిల్లా కేంద్రంలోని పార్వతీపురంపట్టణం, గ్రామీణ పోలీస్ స్టేషన్లను వార్షిక తనిఖీ నిమిత్తం విచ్చేశారు. ఆయనకు జిల్లాఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, అదనపు ఎస్పీ దిలీప్ కిరణ్, జిల్లాల్లోని పోలీస్ అధికారులు పుష్పగుచ్ఛెంలు అందజేసి ఘనస్వాగతం పలికారు. రెండు పోలీస్ స్టేషన్లలోను గౌరవ వందనం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో నాటు సారా అరికట్టేందుకు జిల్లాఎస్పీ ఏర్పాటు చేసిన రెండు చెక్ పోస్టుల వద్ద ఏపీఎస్పి, సాదారణ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రస్తుతం పోలీసు కొరతఉన్నప్పటికీ పెద్దగా ఇబ్బందులు లేవన్నారు. ఇటీవల ప్రభుత్వం విడుదలచేసిన నోటిఫికేషన్ ద్వారా 2023లో ఆరువేలమందిని భర్తీ చేయనుండగా దానితో సిబ్బందికొరత తీరుతుందనితెలిపారు. మావోయిస్టుల కదలికలు గతంతో పోలిస్తే ప్రస్తుతం తగ్గుముఖం పట్టాయని, తమ పోలీస్ శాఖ మాత్రం అప్రమత్తతతో ప్రత్యేక నిఘా ఏర్పాటుచేయడం జరిగిందన్నారు, అలాగే ఏజెన్సీ ప్రాంతంలో శిల్లింగి వంటి మూఢనమ్మకాలు ప్రస్తుతంతగ్గాయని, వాటిపై అవగాహన కల్పించేందుకు కళాజాతాలను పోలీస్ శాఖ ద్వారా నిర్వహిస్తామని తెలిపారు. కొత్తగా ఏర్పడిన పార్వతీపురం మన్యంజిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ సంతృప్తి కరంగా ఉందన్నారు. ఆయనతో జిల్లా ఎస్పీ వి. విద్యా సాగర్ నాయుడు, అదనపు ఎస్పీ దిలీప్ కిరణ్,పార్వతీపురం,పాలకొండ డి. ఎస్పీలు సుభాష్,కృష్ణారావు, ఎస్బి సిఐ శ్రీనివాసరావు, సిఐలు కృష్ణారావు, విజయానంద్, పట్టణ, గ్రామీణ ఎస్ ఐలు ఫ్రక్రుద్దీన్, అమ్మన్నరావు,సింహాచలం ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మన్యంలో సబ్ కలెక్టర్ పర్యటన

విశాలాంధ్ర-సీతంపేట:మండలం శంభం పంచాయతీ ఆడలి గ్రామంలో గల పాఠశాలను పాలకొండ సబ్ కలెక్టర్ నూరల్ కమల్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశా లకు ఉపాధ్యాయులు ఎవరు హాజరు కాకపోవడంతో ఎంఈఓ కు రిపోర్ట్ పంపించడం జరిగిందని సబ్ కలెక్టర్ తెలిపారు. అనంతరం విద్యార్థులకు విద్య పై పలు అవగాహన ప్రశ్నలు అడిగితెలుసుకున్నారు. అనంతరం కుసిమి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను, ఆర్బికే కేంద్రంను పరిశీలించడం జరిగిందని తెలిపారు. మన్యం ప్రాంతంలో మారుమూల పాఠశాలకు ఉపాధ్యా యులు తప్పనిసరిగా హాజరవ్వాలని లేనియెడల చర్యలు తీసుకుంటామని అన్నారు. అదే విధంగా ఆర్బికే కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చెయ్యాలని తెలిపారు.

సర్వే డిప్యూటీ తహశీల్దారుగా చిట్టెమ్మ, ఆర్ఐ గా కరుణాకర్

విశాలాంధ్ర-సీతానగరం: స్తానిక తహశీల్దార్ కార్యాలయంలో సర్వే విభాగానికి మొదటి డిప్యూటి తహశీల్దారుగా పప్పుల చిట్టెమ్మ పదవీ భాధ్యతలు స్వీకరించారు. ఆమె పార్వతీపురంలో ఎన్నికలవిభాగం సీనియర్ అసిస్టెంటుగా పనిచేసి పదోన్నతిపై ఇక్కడ జాయిన్ అయ్యారు. ఇక్కడ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన సిహెచ్. రాజేష్ కు పదోన్నతి రాగా పార్వతీపురం కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంట్ గా బదిలీ చేశారు.పార్వతీపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన పొట్నూరు కరుణాకర్ కు పదోన్నతివ్వగా ఆయన ఇక్కడ ఆర్ ఐ గా జాయిన్ అయ్యారు. ఇద్దరు విధుల్లో జాయిన్ అయ్యారని, ఇక్కడ ఆర్ ఐ రాజేష్ రిలీవ్ అయ్యారనితహశీల్దార్ ఎన్వీ రమణ చెప్పారు. మండల ప్రజలకు అందుబాటులో ఉండి,మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని చిట్టెమ్మ, కరుణాకర్లు తెలిపారు.

జంజావతి ప్రాజెక్ట్ పనులు పునం: ప్రారంభంపై అంబటిని కలిసిన జమ్మాన

విశాలాంధ్ర-పార్వతీపురం: జంఝావతి ప్రాజెక్టు పనులను సకాలంలో పూర్తి చేసి పార్వతీపురం మన్యం జిల్లాకు న్యాయంచేయాలని ఏ.పి.టిడ్కో చైర్మెన్ జమ్మాన ప్రసన్న కుమార్ అంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదలశాఖా మంత్రి అంబటి రాంబాబును గురువారం క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకముగా కలిసి విజ్ఞప్తి చేశారు. పార్వతీపురం మన్యంజిల్లాలోని కొమరాడ మండలంలోని రాజ్యలక్ష్మీపురం గ్రామంవద్ద స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ హయాములో జలయజ్ఞంలో జంఝావతి ప్రాజెక్ట్ మీద రబ్బర్ డాంనిరాణాన్ని ప్రారంభం చేశారని,ప్రస్తుతం జంజావతి ప్రాజెక్ట్ పనులను దంగభద్ర గ్రామంవద్ద వైఎస్సార్సీపీ ప్రభుత్వం చొరవతో రూ.5 కోట్లు శాంక్షన్ లభించి పనులు జరుగుతున్నయని తెలిపారు. మిగిలిన పనులు ఆర్ కె ఎస్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఇంకనూ చేయవలసిన ఉన్నటువంటి వాటర్ డిస్ట్రిబ్యూషన్ కొరకు చేపట్టినటువంటి 14.94 కిలోమీటర్లు మరియు 26.925 కిలోమీటర్లు క్రింది స్థాయి లింక్ కాలువ నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించమని విజ్ఞప్తిచేశారు. ఈ పనులు పూర్తి జరిగితే కొన్ని వందల మంది రైతులకు సంబంధించి కొన్నివేల ఏకరాలభూమి సాగులోకివచ్చి ఈప్రాంత రైతుల జీవనాధారమైన వ్యవసాయం చేసుకొని వారు సంతోషంగా జీవించడానికి అవకాశం ఉంటుందని వివరించారు. దీనికి సంబంధించి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఉన్నతస్థాయి అధికారుల ఇచ్చిన ప్రాదేశిక రిపోర్టునుకూడా జతపరుస్తూ అంబటికి రైతుల పక్షాన వినతిపత్రం అందజేశానని తెలిపారు. దీనికి మంత్రి స్పందిస్తూ రాష్ట్రకార్యాలయ ఉన్నత స్థాయి సిబ్బందితో మాట్లాడి వారికి ప్రస్తుత ప్రాధాన్యతను తెలియపరుస్తూ, ఇంకనూ చేయవలసి ఉన్నటువంటి నిర్మాణ పనులను వెనువెంటనే మొదలు అయ్యే విధంగా సదరు కాంట్రాక్టర్ వారికి ఆదేశాలు ఇవ్వాలని ఆదేశించారని జమ్మాన చెప్పారు.

ప్రచారం చేసినంతగా ధాన్యం కొనుగోలు ఎందుకు జరపటం లేదు

- తక్షణమే ధాన్య సేకరణ వేగవంతం చేసి రైతులకు భరోసా కల్పించాలి
- ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలి
- ఈ నెల 16న పార్వతీపురం కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా
- రైతు సంఘాల సమన్వయ సమితి

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో పార్వతీపురం రైతు కూలీ సంఘం కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో జిల్లాలో ధాన్యం సేకరణపై జరుగుతున్న జాప్యం, సకాలంలో ధాన్యం కొనుగోలు జరగకపోతే కాలం గడుస్తున్న కొలది రైతు ఒత్తిడి గురై ఆందోళనలో దళారులు, మిల్లర్లు చేసే దోపిడికి గురికాక తప్పదని ఇప్పటి వరకు జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం చేసిన ప్రయత్నాలన్నీ వృధాకాక తప్పదని సమావేశం అభిప్రాయ పడింది. కనుక తక్షణమే ధాన్యం కొనుగోలు జరగకపోతే రైతులకు అండగా రైతు సమన్వయ సమితి ఆధ్వర్యంలో కలిసొచ్చే పార్టీలతో కలిపి పార్వతీపురంలో 16వ తేదీన భారీ ఆందోళన కార్యక్రమం చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు జరిగిన తరువాత రైతు అకౌంట్‌లో 21 రోజుల తరువాత సొమ్మును జమ చేస్తామని చెబుతున్నప్పటికీ వాస్తవ అనుభవాలు విరుద్ధంగా ఉన్నాయని కొన్ని సందర్భాల్లో నెలలు గడుస్తున్నా రైతులు డబ్బులు అందడం లేదని కావున రాష్ట్ర ప్రభుత్వమే ఒక ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి ఆ నిధి నుండి రైతు అకౌంట్లో ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలలో డబ్బును రైతు అకౌంట్లో జమ చేయాలని, ఈక్రాప్ బుకింగ్ లో జరిగిన తప్పిదాలను కూడా పరిగణలోకి తీసుకొని రైతుల నుంచి ధాన్యం సేకరించాలని, దీనికై జిల్లా వ్యాప్తంగా ఉమ్మడిగా ప్రచారం చేయాలని రైతులను కదిలించాలని సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు, సహాయ కార్యదర్శి తోట జీవన్న, రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి డి. వర్మ, సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పాలక రంజిత్, జనసేన పార్టీ నాయకులు వంగల దాలినాయుడు, ముత్యాలు, శ్రీనునాయుడు, భాస్కరరావు, జి. సూరయ్య, విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లింగ సమానత్వం అనేది ప్రాథమిక మానవ హక్కు

వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : లింగ సమానత్వం అనేది ప్రాథమిక మానవహక్కు అని వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు అన్నారు. ఎస్.కోటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన 'లింగ వివక్షతకు ఇక ముగింపు' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎం.పి.పి మాట్లాడుతూ ఆడ, మగ సమానత్వం ఇప్పట్లో సాధ్యం కాదు అనేది ప్రపంచంలోని అన్ని సమాజాల్లో బలంగా పాతుకుపోయిన ఒక ఆలోచన అని స్పష్టం చేశారు. కానీ సాధనతో అన్నీ సమకూరుతాయనేది మనందరికీ తెలిసిందేనని, ఆ నమ్మకంతోనే ఐక్యరాజ్య సమితి 2030 సంవత్సరాన్ని గడువుగా నిర్ణయించిందన్నారు. లింగ సమానత్వం అనేది ప్రాథమిక మానవ హక్కు మాత్రమే కాదని, శాంతియుత, సంపన్నమైన, స్థిరమైన ప్రపంచానికి అవసరమైన పునాది అని సూచించారు. లింగ సమానత్వంలో పిల్లల వైఖరిని రూపొందించడంలో తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులు ముఖ్య పాత్ర పోషించాలని, జెండర్ రోల్స్ పట్ల పిల్లల ప్రవర్తనలో మార్పులు తీసుకురావడానికి టీచర్ల శిక్షణ కచ్చితంగా సహాయపడుతుందని అన్నారు. మహిళల హక్కులను ప్రోత్సహించే సామాజిక మార్పును తీసుకు రావడానికి విద్య అత్యంత శక్తిమంతమైన సాధనాల్లో ఒకటని పేర్కొంటూ, టీచర్లు విద్యావ్యవస్థకు మూల స్తంభం కాబట్టి, పాఠశాల స్థాయి నుంచే మార్పుకు ప్రయత్నించాల్సి ఉంటుందని అన్నారు. అయితే, తరగతి గదుల్లో పాత పద్ధతిలో భాషను ఉపయోగించకుండా, ప్రణాళికా బద్ధమైన శిక్షణ ద్వారా టీచర్లు లింగ అసమానతలను తొలగించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎస్.కోట జెడ్పీటీసి మమ్ములూరి విజయలక్ష్మి, ఎస్.కోట సర్పంచ్ గనివాడ సంతోషికుమారి, ఎం.పి.టి.సిలు మజ్జి దేవి, బొడ్డేటి ఆదిలక్ష్మి, వార్డు మెంబర్లు భారతి, ఎర్నమ్మ, గౌరీశ్వరి, ఐ.సి.డి.ఎస్ ఉద్యోగులు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీ జరిగింది.

పెదబోగిలిలో ఇంటికోసం ఒక గంట ప్రత్యేక కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని పెదబోగిలి గ్రామంలో ఇంటికోసం ఒక గంట కార్యక్రమంను ఎంపిడిఓ కృష్ణ మహేష్ రెడ్డి గురువారం నిర్వహించారు. పెదబోగిలి సచివాలయబృందంతో కలిసి జగనన్న ఇల్లలబ్ధిదారులను కలిసి వారి సమస్యలను తెలుసుకుని ఇండ్ల నిర్మాణం నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఎంపిడిఓ కృష్ణ మహేష్ రెడ్డి కోరారు. లబ్ధిదారులను చైతన్య పరిచారు. లబ్ధిదారులు లేఅవుట్ లోని సమస్యలను తెలియచేయగా లేఅవుట్ ను పరిశీలించి సీసీ కాలువ నిర్మాణం పూర్తి వెంటనే చేపట్టి పూర్తిచేయాలని గ్రామ పంచాయతీ ఈవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గరికయ్య, ఈఓ వెంకటరావు, సెక్రటరీ సుధారాణి, సచివాలయం సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నేడు ఏన్‌కేఅర్‌పురంలో హౌసింగ్ డే

ఎంపీడీఓ పట్నాయక్

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని నీలకంఠ రాజపురం సచివాలయ పరిదిలోని ఏన్.కే.అర్ పురం, చిన గుడిపాల పంచాయితీలలో శుక్రవారం హౌసింగ్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి కూర్మ నాథ్ పట్నాయక్ తెలిపారు. కాగా ప్రతీ శనివారం నిర్వ హించే ఈ హౌసింగ్ డే కార్యక్రమం నెలలో రెండవ శని వారం కావడంతో శుక్రవారం నాటికి మార్చడం జరిగి ందని ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేకాధికారి పి.లక్ష్మినారాయణ హాజరవుతారన్నారు. అలాగే ఏం.పి.పి. జేడ్.పి.టీ.సిలు దొగ్గ సత్యవంతుడు(సతీష్)శానాపతి అప్పలనాయుడు. అయా గ్రామాల సర్పంచులు హజరయి ఈ కార్యక్రమం నిర్వహించాలని అయన కోరారు.

పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు

వెలుగు ఏపీఎం సురేష్ కుమార్

విశాలాంధ్ర - శృంగవరపుకోట : పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వెలుగు ఏపీఎం సురేష్ కుమార్ అన్నారు. లింగ వివక్షను విడనాడాలని కోరుతూ ఎస్.కోట వెలుగు కార్యాలయం ఆవరణలో జెండర్‌పై అవగాహన, ర్యాలీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పొదుపు సంఘం మహిళలు, గ్రామ సంఘాల అధ్యక్షులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ డిసెంబర్ 23వ తేదీ వరకు లింగ వివక్షపై అవగాహన కార్యక్రమాలను పాఠశాలలు, కళాశాలల్లో గ్రామ సంఘాలు ద్వారా చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల ప్రతినిధులు, వెలుగు అధికారులు, సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచండి

వైస్ ఎంపీపీ సుధారాజు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి వారితో చదివించడం బాగా సాధన చేయించాలని ఉపాధ్యాయులకు వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు సూచించారు. ఎస్.కోట పట్టణంలోని చింతబడి ఆవరణలో గల ప్రాథమిక పాఠశాలను జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, సర్పంచ్ గనివాడ సంతోషి కుమారితో కలిసి వైస్ ఎంపీపీ సుధారాజు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా చదువులో విద్యార్థుల సామర్థ్యం పరీక్షించారు. ప్రభుత్వం అందజేస్తున్న సౌకర్యాలను విద్యార్థులకు తెలియజేసారు. బాగా చదువు కోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలనే ముఖ్యమంత్రి జగనన్న తపనను అర్థం చేసుకుని నడుచుకోవాలని ఉపాధ్యాయులను కోరారు.

జిల్లాస్థాయి త్రోబాల్ పోటీలకు డీవీఎల్ స్కూల్ విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - శృంగవరపుకోట : శృంగవరపుకోట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం జరిగిన స్కూల్ గేమ్స్ జిల్లాస్థాయి త్రోబాల్ అండర్ 14 విభాగంలో ఎస్.కోట మండలం, భవానీనగర్ గ్రామంలోని డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న పి.శ్రీలిఖిత్ విజయనగరం జిల్లా జట్టుకు ఎంపిక అయ్యాడు. స్కూల్ ఆవరణలో జిల్లా స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థి శ్రీలిఖిత్‌కి అభినందన సభను గురువారం నిర్వహించారు. విద్యార్థి శ్రీలిఖిత్ ను డాక్టర్ వరలక్ష్మి సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ పొట్నూరు వరలక్ష్మి, పొట్నూరు రాజేంద్రప్రసాద్, స్కూల్ డైరెక్టర్ పొట్నూరు సిద్ధు, డీవీఎల్ స్కూల్ ప్రిన్సిపల్ కండిపల్లి రమేష్, డాక్టర్ వరలక్ష్మి ఫిజికల్ ఎడ్యుకేషనల్ ప్రిన్సిపల్ డాక్టర్ భార్గవ్ రామ్, పి ఆర్ న్ బీఈడీ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటరమణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని అభినందనలు తెలియజేశారు.

దివ్యాంగుల ఉపకరణాలకు ఎంపిక

విశాలాంధ్ర - గరివిడి : స్థానిక భవిత కేంద్రం గరివిడి నందు దివ్యాంగులకు ఉచిత ఉప కరణాల ఎంపిక కోసం నిర్ధారణ శిబిరం, ఉచిత బస్ పాస్లు కోసం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారుగా 180 మంది దివ్యాంగులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో వినికిడి యంత్రాలు - 15,%CP Chairs- 21,rolator-1,Try cycle%-1 ఎంపికయ్యారు. అదే విధంగా 180 మంది దివ్యాంగులకు మూడు సంవత్సరాల validity తో బస్ పాస్ లు ఇవ్వడమైంది. ఈ కార్యక్రమంలో జిల్లా సహిత విద్య సమన్వయకర్త శ్రీ ఎస్.సూర్యారావు ,సహాయ సహిత విద్య సమన్వయకర్త శ్రీమతి ఏం.భారతి గారు, వైద్య నిపుణులు డా.శ్రీ A.Tajkumaar, సిహెచ్.వినయరాజా, ఏవో కృష్ణమూర్తి, మూడు మండలాల రమణారావు తదితరులు పాల్గొన్నారు.

ఫెన్సింగ్ క్రీడాకారులకు అభినందనల వెల్లువ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను, డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అభినందించారు. ఇప్పటికే ఖోఖో, కబడ్డీ క్రీడల్లో జిల్లాకు ఎంతో ఖ్యాతి ఉందని, ఫెన్సింగ్‌లో కూడా క్రీడాకారులు రాణించడం అభినందనీయమని అన్నారు. జాతీయ స్థాయి పోటీల్లో కూడా విజేతలుగా నిలిచి, జిల్లాకు మంచి పేరు తేవాలని కోలగట్ల కోరారు. కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-14 ఫెన్సింగ్ పోటీల్లో జిల్లాకు చెందిన ఎ.రుత్విక్, సిహెచ్ ఛరిష్మా విజేతలుగా నిలిచారు. వీరిరువురు కేరళ లో జరిగే జాతీయ పోటీల్లో పాల్గొననున్నారు. అండర్ విభాగంలో విజేతలుగా నిలిచిన కె.పవన్‌కుమార్, కె.లక్ష్మీనారాయణ, మహారాష్ట్రలోని నాసిక్‌లో జరిగే జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొననున్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'పరిసరాల పరిశుభ్రత'

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'ఉన్నత్ భారత్ అభియాన్' ఆధ్వర్యంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వాసుదేవరావు అధ్య క్షతన కళాశాల ప్రాంగణంలో పరిసరాల పరిశుభ్రత కార్య క్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల ప్రాంగణంలో చెత్త చెదారాలను, వ్యర్థ పదార్థాలను తొలగించడం వలన తరగతి గదుల్లో క్రిమి, కీటకాలు రాకుండా ఉంచవచ్చన్నారు. కో-ఆర్డినేటర్ బి.సంధ్యారాణి మాట్లాడుతూ కళాశాల ఆవరణలో పచ్చదనం పరిశుభ్రత కార్య క్రమాన్ని చేపట్టడం, కళాశాల ఆవరణలో చెత్తాచెదారాన్ని తొలగించే పనులు చేపట్టడం చాలా మంచి విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీవలీఖాన్, డాక్టర్ రవీంద్రనాథ్, శ్రీలక్ష్మీ , సిహెచ్ శ్రీనివాస్ రావు, వాలంటీర్లు పాల్గొన్నారు.

కళాకారుల సమస్యలు పరిష్కారానికి కృషి

రాష్ట్ర క్రియేటివిటీ కల్చర్ కమిషన్ చైర్‌పర్సన్ ఉష

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : కళాకారుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర క్రియాటివిటీ కల్చరల్ కమిషన్ చైర్ పర్సన్ వంగపండు ఉష అన్నారు గురువారం అఖిల ప్రజా కళా కారుల సంక్షేమ రాష్ట్ర ప్రధాన కార్యాలయం గరుగుబిల్లి మండలం ఎర్రన్న గుడి వద్ద రాష్ట్ర క్రియేటివిటీ కల్చర్ కమిషన్ చైర్ పర్సన్ వంగపండు ఉష , అలాగే మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్ ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో సంఘ సలహాదారులు ద్వారపురెడ్డి రామ్మోహన్‌రావు, జట్టు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ డి.పారినాయుడు సంఘ రాష్ట్ర అధ్యక్షులు ద్వారపురెడ్డి ధనుంజయ రావు ప్రధాన కార్యదర్శి రౌతు వాసుదేవరావు, సంఘ గౌరవ అధ్యక్షురాలు కె.మంగాదేవి వ్యవస్థాపక సభ్యులు కోశాధికారి మువ్వల వెంకటరమణ కార్యదర్శులు బొంగు భాస్కరరావు,గంటా సూర్యనారాయణ, రౌతు అజయ్ కుమార్, ఉపాధ్యక్షులు బి. హరిబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రెడ్డి భూషణరావు శ్రీమతి చింతాడ గోవిందమ్మ తదితరులు కళాకారులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. క్రియేటివిటీ చైర్ పర్సన్ వంగపండు ఉష గారు మాట్లాడుతూ కళాకారుల సమస్యల మీద చిత్తశుద్ధితో పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర కార్యాలయం ఏర్పాటు చేయడం శుభ పరిణామమని, చింతామణి నాటకం నిషేధించడంపై ప్రభుత్వ దృష్టి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆమె భరోసా ఇచ్చారు.

అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో జేఎన్‌టియుకె విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఈనెల 2 ,3 తేదీలలో జేఎన్‌టియుకే అనుబంధ కళాశాల అయిన ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల (సూరంపాలెం) లో నిర్వహించిన సెంట్రల్ జోన్ అదెల్టిక్ ఛాంపియన్షిప్ పోటీలలో జేఎన్టీయూ గురజాడ విద్యా ర్థులు 4ఐ400 మీటర్ల రిలేలో బం గారు, హై జంప్ మహిళల విభాగంలో కంస పత కం సాధించారు వీరికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే శ్రీ కుమార్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏవి పాపారావు విద్యార్థిని విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు. వీరంతా రానున్న కాలంలో ఎన్నో విజయాలు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేయాలన్నారు. వీరికి ఫిజికల్ డైరెక్టర్ కె నాగరాజు ఎం ఎల్లారీశ్వరి అభినందనలు తెలిపారు.

10న జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ అండర్-14,17,19 స్కూల్ గేమ్స్ ఎంపికలు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోటలో ఈ నెల 10వ తేదీ శనివారం ఉదయం 9.00 గంటలకు ఎస్.కోట స్పార్టాన్ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియమ్‌లో అండర్ -14, 17, 19 స్కూల్ గేమ్స్ బాలురు, బాలికల షటిల్ బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు నిర్వహి స్తున్నట్లు ఈ ఎంపిక పోటీల ఆర్గనైజింగ్ కార్యదర్శి, ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు గురువారం తెలిపారు. ఈ ఎంపిక పోటీలు అండర్ -14 ,17 ఎస్జీఎఫ్ కార్యదర్శి ఎల్.వి.రమణ, అండర్ -19 ఎస్జీఎఫ్ కార్యదర్శి పి.వి.ఎల్.ఎన్.కృష్ణల ఆధ్వర్యంలో జరుగుతాయని శ్రీరాములు తెలిపారు. పాల్గొనే క్రీడాకారులు ఎవరి బ్యాట్స్, మావిస్ -350 యోనె క్స్ షటిల్ కాక్స్ వారే తెచ్చుకోవవలెనని వెల్లడించారు. బ్యాడ్మింటన్ షూస్ ఖచ్చితంగా ఉండాలి, లేకపోతే బేర్ ఫుట్‌తో ఆడాలి. అండర్-19లో పాల్గొనే క్రీడాకారులు 01 - 01 -2004 న, తరువాత జన్మించినవారు అర్హులు. మీరు చదువుచున్న కాలేజ్ నుండి స్టడీ, 10వ తరగతి మార్క్ లిస్ట్ జెరాక్స్ తీసుకొని రావాలి. వివరాలకు 7989199534 ను సంప్రదించ వలెను. ఈ పోటీలకు స్నేహ స్వచ్ఛంద సంస్థ వారు భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. అని శ్రీరాములు చెప్పారు. ఈ కార్యక్రమంలో పొట్నూరు శ్రీరాములు, విజయరామరాజు, ప్రసాద్‌లు పాల్గొన్నారు

రాష్ట్రానికి 'ఇదేమి ఖర్మ'

విశాలాంధ్ర - పూసపాటిరేగ : రాష్ట్రంలో ప్రజలుకు జరుగుతున్న అన్యాయాలను ప్రశించట కొరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అదేశాలు మేరకు నెల్లిమర్ల నియోజకవర్గం ఇంఛార్జ్ పతివాడ నారాయణ స్వామి నాయుడు ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి పథివాడ గ్రామములో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాతూ ఇంత రాజ్యాంగ విరుద్ధం గా పర్పిపాలన ఎప్పుడు చూడ లేదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్సి మహంతి చిన్నంనాయుడు మండల పార్టీ అధ్యక్షుడు మహంతి శంకర్రావు మాజీ జిల్లా లీగల్ సెల్ల్ అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు,స్థానిక సర్పంచ్ రౌతు స్వామినాయుడు,కనిమెల్ల మాజీ ఎంపీటీసీ దూరగాని సూర్యారావు,రెల్లివలస టీడీపీనాయకులు ఇజిరౌతు ఈశ్వరరావు, నెల్లిమర్ల నియోజకవర్గ టీడీపీ నాయకులు మహంతి కిశోర్, మాజీ సర్పంచ్ బొంతు రవి, స్థానిక టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గిడ్డంగులు ,ఎంఎల్ఎస్ పాయింట్లను తనిఖీ చేసిన బృందం

విశాలాంధ్ర - పార్వతీపురం/సీతంపేట : జిల్లాలో రైస్ బఫర్ గొడౌన్లు, ఎంఎల్ఎస్ పాయింట్లను ప్రత్యేక బృందం తనిఖీలు నిర్వహించింది. గురువారం భామిని, సీతంపేట మండలాల్లో విజిలెన్స్ డెప్యూటీ కలెక్టర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్, జిల్లా సరఫరా అధికారి, క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ సంయుక్తంగా తనిఖీలను నిర్వహించారు. ఇప్పటికే పార్వతీపురం, సూరంపేటలలో తనిఖీలు నిర్వహించారు. రైస్ బఫర్ గొడౌన్లు, ఎంఎల్ఎస్ పాయింట్ల పరిస్థితులపై కమిటీ తనిఖీ నిర్వహించి పౌర సరఫరాల శాఖ కమీషనర్ కు నివేదికలను అందిస్తుందని విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ తెలిపారు. గిడ్డంగులలో పరిశుభ్రత అవసరమని, బియ్యం నిల్వలు, రికార్డుల పరిశీలన చేయడం జరిగిందని వాటి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బృందంలో విజిలెన్స్ డెప్యూటీ కలెక్టర్ బి. నారదముని, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎండి నాయక్, జిల్లా సరఫరా అధికారి కెవిఎల్ఎన్ మూర్తి, ఎఫ్.సి.ఐ క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు సత్య కళాశాల విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - విజయనగరంటౌన్ : తోటపాలెంలో గల సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి మిస్టర్. రేగాన. వెంకటేష్ ఇటీవల ఆంధ్ర యూనివర్సిటీ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ 2022 లో జరిగిన ఫుట్ బాల్ మ్యాచ్లో ఆడి అంతర్ యూనివర్సిటీ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ 2022 కు జాతీయ స్థాయికి ఆడే టీంలో ఎంపిక అయ్యాడు. ఈ విద్యార్థి జాతీయస్థాయిలో జరిగే ఫుట్ బాల్ మ్యాచ్ కు కేరళలో కాళీ ఘాట్ కు ఈ నెలాఖరున వెళ్ళనున్నాడు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సంచాలకులు డాక్టర్. ఎం.శశిభూషణరావు మరియు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం.వి. సాయి దేవ మణి అభినందనలు తెలియజేశారు. జాతీయ స్థాయిలో కూడా గెలిచి ఫుడ్ బాల్‌లో మంచి స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్సిసి ఆఫీసర్ కెప్టెన్ ఎం సత్యవేణి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విపత్తుల నివారణకు తక్షణ స్పందన అవసరం

విశాలాంధ్ర - పార్వతీపురం/పార్వతీపురం టౌన్ : విపత్తుల నివారణకు తక్షణ స్పందన అవసరమని జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు అన్నారు. విపత్తుల నిర్వహణ, నివారణపై జాతీయ విపత్తుల యాజమాన్య సంస్థ సౌజన్యంతో రాష్ట్ర విపత్తుల యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో ఆపద మిత్రలకు 12 రోజుల శిక్షణా కార్యక్రమం గురువారం సెయింట్ పాల్ లూథరన్ చర్చి వద్ద ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని డిఆర్ఓ వెంకటరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ విపత్తుల నిర్వహణ, నివారణపై ఆపద మిత్ర శిక్షణ పొందడం శుభ సూచకం అన్నారు. శిక్షణా కార్యక్రమాన్ని ఆసక్తితో స్వీకరించాలని తద్వారా సమాజానికే కాకుండా సొంతానికి కూడా ఉపయోగపడుతుందని వివరించారు. తుఫానులు, వరదలు, భూకంపాలు, వడ దెబ్బ తదితర అంశాలు విపత్తుల క్రింద వస్తాయని ఆయా సమయాల్లో ఏవిధంగా స్పందించాలనే అంశంపై శిక్షణా కార్యక్రమం ఉపయోగ పడుతుందని చెప్పారు. విపత్తుల నిర్వహణ, నివారణలో పాల్గొనడం గొప్ప అదృష్టమని పేర్కొన్నారు. ఆపద మిత్రలు తమ ప్రాంతంలో విపత్తుల సమయంలో చురుకుగా వ్యవహరించి ఆస్తి, ప్రాణ నష్టాల నివారణలో అంకిత భావంతో పనిచేయాలని కోరారు. పార్వతీపురం మన్యం జిల్లా విపత్తుల నిర్వహణలో ఆదర్శంగా నిలవడానికి ఆపద మిత్రలు ముందుండాలని పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి డా. ఎం. అశోక్ కుమార్ మాట్లాడుతూ విపత్తులు సంభవించినపుడు ప్రాణ, ఆస్తి నష్టాలను, ఆరోగ్య సమస్యలు, ఉపాధి కోల్పోవడం వంటి సమస్యలను సమాజం ఎదుర్కుంటుందన్నారు. విపత్తులలో కలిగే నష్టాలు, బాధల నుండి నివారణకు, అండగా ఉండుటకు ఆపద మిత్రలను ఎంపిక చేసి శిక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామ వాలంటీర్లు, ఆశాలు, హెూం గార్డులు, నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్లు తదితర వర్గాల నుంచి ఆపద మిత్రలను ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. శిక్షణా కార్యక్రమం 12 రోజుల పాటు సాగుతుందన్నారు. వివిధ అంశాలపై నిపుణులైన వారితో శిక్షణ ఉంటుందని తెలిపారు. జిల్లా గ్రామ పంచాయితీ అధికారి బలివాడ సత్యనారాయణ మాట్లాడుతూ విపత్తులకు ముందు, విపత్తుల సమయంలో, విపత్తుల అనంతరం తీసుకోవలసిన చర్యలపై చక్కని అవగాహన, ప్రణాళిక ఉండాలన్నారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. టి. జగన్మోహనరావు మాట్లాడుతూ తక్కువ సమయంలో స్పందించడం వలన ప్రాణాలు కాపాడగలమన్నారు. జిల్లా మత్స్య శాఖ అధికారి వేముల తిరుపతయ్య మాట్లాడుతూ ఆపద మిత్ర సామాజిక బాధ్యత కలిగిన అంశం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జావేద్, జిల్లా శిక్షణా మేనేజర్ ఎ. దేముడు, తదితరులు పాల్గొన్నారు.

పొంచి వున్న ప్రమాదం....

- జాకేరు, కరకవలస మధ్య కుమిలిన తారురోడ్డు - పట్టించుకొని అర్‌అండ్‌బి అధికారులు

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని జాకేరు,కరకవలస మధ్య జాకేరు చెరువు దగ్గర అర్ అండ్ బి రహదారి కుమిలిపోవడంతో రోడ్డు గుండా ప్రయాణం చేసె వాహన చోదకులు ఏప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొంది. సొంపురం వయా ఆనందపురం వేళ్ళే తారురోడ్డు నుండి జాకేరు మీదుగా కరకవలస, చామలాపల్లి, దబ్బిరాజు పెట, మీదుగా వల్లంపూడికి చేరె రహదారిలో బడి బస్సుతో పాటు నిత్యం అయా గ్రామాల వాహన చోదకులుతో పాటుగా ఇతర వాహనాలు నిత్యం ప్రయాణికులు ప్రయాణం చేసే ఈ రహదారిలో తారురోడ్డుకి గండిపడి నెలరోజుల కావస్తున్నప్పటికీ సంబంధిత రోడ్లు భవనాలు అదికారులకు పట్టుకపోవడం విడ్డూరంగా వుందని అయాగ్రామాల ప్రజలతో పాటు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఏస్.ఏ రోడ్డు నుండి అతవకు వేళ్ళే రహదారిని అభివృద్ధి చేయాలని మండల సర్వసభ్య సమావేశంలో పలుమార్లు అగ్రామ సర్పంచ్ జి.వేమనరాము మ్నెరపేట్టు కోగా మండల సర్వసభ్య సమావేశానికి వచ్చిన జేడ్పీ చైర్మెన్ మజ్జి శ్రీనివాసరావు జిల్లా పరిషత్ నిధులు మంజూరు చేయగా నేటికీ ఆరోడ్డు పనులు చేపట్టిన దాఖలాలుక కనిపించలేదు. రాష్ట్ర అభివృద్ధిలో వైసిపి చేసినట్లు మరేపార్టీ చేయలేదని చేప్పుకుతిరిగే ప్రజాప్రతినిధులైనా ఈ సంఘటనలపై స్పందించి తారురోడ్డులకు మరమ్మత్తు పనులను చేపట్టే విదంగా కృషి చేయాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై శృంగవరపుకోట డివిజన్ అర్‌అండ్‌బి జె.ఇ.ఇ. కే.వి.రమణ ను వివరణ కోరగా అ రహదారిలో రోడ్డుకి గండిపడినట్లు మా దృష్టికి రాలేదని ఇటీవల అ రహదారిలో జంగిల్ క్లియర్ పనులు చేయడం జరిగిందని రహదారిని పరిశీలించి గండిపూడ్చేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు.

నవరత్నాలతో ప్రతి ఒక్కరికీ మేలు : ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : నవరత్నాల ద్వారా ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, ఈ పథకాలతో అందరికీ మేలు కలుగుతొందని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్ కోట మండలం, వెంకటరమణపేట గ్రామ సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తాను వెళ్లిన ప్రతి చోటా ప్రజలు అపూర్వ స్వాగతం పలికారంటే రాష్ట్ర ముఖ్యమంత్రి పట్ల ప్రజలలో గౌరవమే కారణమని చెప్పారు. ముఖ్యంగా ఆదరణకు నోచుకోని వితంతువులు, ఒంటరి మహిళలు, వృద్ధులు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల పట్ల చాలా సానుకూల దృక్పథంతో ఉన్నారని వ్యాఖ్యానించారు. ఇంతకు ముందు పెన్షన్ సొమ్ము తీసుకోవడానికి పడ్డ ఇబ్బందులను తనతో పంచుకున్నారని పేర్కొన్నారు. సీఎం జగనన్న తమకు ఓ మనవడిగా, అన్నగా, బిడ్డగా, పెద్ద కొడుగ్గా మారిపోయారంటూ తెలుపుతున్నారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఏవైతే నవరత్నాల పేరిట హామీలు ఇచ్చారో అవన్నీ కూడా అమలు చేస్తూ ఉండటం వలన తన, తర, తమ భేదం లేకుండా ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరిందని, సంక్షేమ పథకాల రూపంలో ఆర్థిక ప్రయోజనం దక్కిందని చెప్పారు. ఇంతకుముందు ఆంధ్రప్రదేశ్ లో ఏ ప్రభుత్వం కూడా ఇటువంటి ఆర్థిక చేయొతను ఇవ్వలేకపోయాయని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంగా చేసేందుకు తామంతా కట్టుబడి ఉన్నామని, ఆయనతోనే రాష్ట్రం పురోభివృద్ధి సాధిస్తుందని విశ్వాసం ప్రజలలో కనిపిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, పీఏసీఎస్ చైర్మన్ సాధు బాబు, పోతనాపల్లి సర్పంచ్ వెంకటరావు, ఎస్.కోట వైస్ సర్పంచ్ మోపాడ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ పార్వతి, స్థానిక సర్పంచ్ రామకోటి, ఎంపీటీసీ రామచంద్రుడు, ఆవాల కృష్ణ, ఎక్స్ సర్పంచ్ సత్యవతీ, సత్యనారాయణ, వసి సర్పంచ్ బంగారు నాయుడు, తిమిడి ఎంపిటిసి ధర్మారావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట మండలం, పోతనాపల్లి గ్రామానికి చెందిన మద్దుల నాగమణి గుండె సంబంధించిన వ్యాధితో చికిత్స పొందుతూ చనిపోయినది. ఆమె భర్త మద్దుల దేముళ్ళు కి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2,80,000 చెక్కుని అందజేసిన ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు గురువారం రాత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, పోతనపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకట్రావు, వెంకటరమణ పేట సర్పంచ్ రామకోటి, ఎంపిటిసి రామ చంద్రుడు, ఆవాల కృష్ణ, ఎంపీటీసీ ధర్మారావు, ఎంపీటీసీ కదారి అప్పయ్య, కదారి జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నుండి సంగం తొలగింపు

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మండలంలో గత మూడు నెలలుగా సిపిఐ నుండి పెనుబాక సంగం అనే వ్యక్తిని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీలో చేర్చుకోవడం జరిగిందని కానీ పార్టీ నిబంధనలకు విరుద్ధంగా పనిచేయటం పార్టీ జిల్లా లీడింగ్ టీం ను సంప్రదించకుండా తన సొంత నిర్ణయాలతో పార్టీ కార్యకలాపాలు చేస్తూ తానే పార్టీ సెక్రెటరీనని చెప్పుకుంటూ పార్టీలో చేర్పించుకొని నిలకడ లేనటువంటి కార్యకలాపాలు చేసినందున పార్టీ నుండి ఈ సంగం అనే వ్యక్తిని పార్టీ లీడింగ్ కమిటీ సభ్యులు నిమ్మక సూరన్న, బిడ్డిక ఆదినారాయణ, డి కన్నయ్య, పి. భాస్కరరావు, బి. పున్నయ్యల నిర్ణయం మేరకు పార్టీ నుండి తొలగించడం జరిగిందని, నేటి నుంచి పార్వతీపురం మన్యం జిల్లాలో ఎటువంటి కార్యకలాపాలు చేసిన పార్టీకి ఎటువంటి సంబంధం లేదని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ కార్యదర్శి పి. భాస్కరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ కమిటీ సభ్యులు నిమ్మక సూరన్న, బిడ్డిక ఆదినారాయణ, డి. కన్నయ, బి. పున్నయ్య వీరఘట్టం మండల నాయకులు కర్రి శ్రీను, ఎం. గౌరునాయుడు ఎస్. విటలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైఎస్ఆర్ కంటి వెలుగు తనిఖీలు

విశాలాంధ్ర - జామి : మండల కేంద్రమైన జామిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా అప్తాలమిక్ అధికారి టి. మురళీ కృష్ణ గురువారం తనిఖీలు నిర్వహించారు. విద్యార్థులలో కంటి సంభందిత వ్యాదులు ఉన్న వారిని తనిఖీ చేయగా వారిలో 18 మందికి కండ్ల జోళ్ళు అవసరమని గుర్తించారు. ఒక విద్యార్థిని మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి రిఫర్ చేసారు. ఆకుపచ్చని ఆకుకూరలు, విటమిన్ ఎ ఉన్న పండ్లు తినాలని సూచించారు. ఈకార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఎన్.అనిల్ ప్రేమ్‌కుమార్, ఎంఎల్‌హెచ్‌పిలు నిహారిక, లిఖిత, హెల్త్ అసిస్టెంట్ సత్య ప్రసాద్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిదులకు ప్రణాళిక శిక్షణ

విశాలాంధ్ర - సీతంపేట : స్థానిక వైటీసీ కేంద్రంలో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి, ఎంపీపీ ప్రజాప్రతినిధులకు ప్రజా ప్రణాళిక శిక్షణ కార్యక్రమంలో పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమల్ పాల్గొని గ్రామ పంచాయతీలు, మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అంతా ప్రణాళిక పై పూర్తి స్థాయిలో అవగాహన పెంపొందించుకొని అభివృద్ధి సాధించాలని సూచించారు. ప్రభుత్వం విడుదల చేస్తున్న బడ్జెట్ పై అత్యవసరమైన ప్రణాళికను ముందస్తుగా తయారు చేసుకుని గ్రామాల్లో త్రాగునీరు, పారిశుధ్యం పై దృష్టారించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి తాసిల్దార్ నరసింహమూర్తి, ఎంపీపీ బిడ్డిక ఆదినారాయణ, ఈఓపిఆర్ సత్యం, పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ పాల్గొన్నారు.

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమానికి మంచి స్పందన : బొబ్బిలి చిరంజీవులు

విశాలాంధ్ర - సీతానగరం : తెలుగుదేశం పార్టీ జాతీయఅధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు నేడునియోజక వర్గంలో పలుగ్రామాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి"కార్యక్రమంకు అనూహ్య స్పందన లభిస్తుందని పార్వతీపురం తెలుగుదేశం పార్టీ నియోజకర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు తెలిపారు. గురువారం ఆయన మండలంలోని చెల్లంనాయుడువలస గ్రామంలోఒకకార్యక్రమంలో పాల్గొన్న ఆయన విశాలాంధ్రతో మాట్లాడారు.గత మూడున్నర ఏళ్లలో వైఎస్సార్సీపీ ప్రభుత్వ వైఫల్యం, ప్రజల్లో వ్యతిరేఖిత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఇదేం ఖర్మ ద్వారా ప్రజలు నుండి గ్రీవేన్స్ స్వీకరిస్తూ గ్రామంలో ఉన్నప్రతీ ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నామని చెప్పారు. ఈప్రభుత్వంలో రైతులు ధాన్యంకొనుగోలు లేక గిట్టుబాటు ధరలేక రైతులు కష్టాలుతో ఇదేం ఖర్మ అనుకుంటూన్నారని తెలిపారు .గతతెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నీటిఆనకట్టలకు, వంటకాలువలకు పనులు చేయించిన బిల్లులు చెల్లించలేదని,ఇప్పుడు కనీసం సాగునీటి కోసం పట్టించుకోని ప్రభుత్వం చూసి ఇదేంఖర్మ అని రైతులు అంటున్నారని తెలిపారు. నిత్యావసర సరకులధరలుపెంపు, గ్యాస్ సిలిండర్ ధర పెంపు, కరెంట్ చార్జీలుపెంపును చూసిన ప్రజలు ఈ ప్రభుత్వంతో ఇదేం ఖర్మ అంటున్నట్లు తెలిపారు.ఎన్నికలు వచ్చే వరకు అన్ని గ్రామాలలో ఇంటింటికి వెళ్లి గతమూడున్నర ఏళ్లలో వైఎస్సార్సీపీ అన్నివిధాలుగా వైఫల్యం చెందిందో దీనిద్వారా వివరిస్తామని చెప్పారు. నిరుద్యోగం, ఆడబిడ్డలకు భద్రత ఏది, బాదుడే బాదుడు, మద్యాంధ్ర ప్రదేశ్, ఊసేలేని అభివృద్ధి, కానరానిరోడ్లు, ఇసుక ఇక్కట్లు, ఏపీరాజదాని ఏది?, అనకొండలా అవినీతి, షాక్ కొట్టించే కరెంటుధరలు, గిట్టనిగిట్టుబాటుధరలు తదితర అంశాలపై ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అని చెబుతామని తెలిపారు. నియోజక వర్గటిడిపి నాయకుల మధ్య ఎటువంటి మనస్పర్థలు లేవని, అంతా సమన్వయంతో, కలిసికట్టుగా ఉండి టీడీపి బలోపేతానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయడమే అందరి ప్రధానలక్ష్యమని, దీనికోసం రేయింబల్లు కష్టపడి పనిచేస్తామని చెప్పారుఆయనతో పాటు నియోజకవర్గ సీనియర్ నేత గర్భాపు ఉదయభాను, మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు కొల్లి తిరుపతి రావు, రౌతు వేణుగోపాలనాయుడు, సాల హరి, వాకాడా పారినాయుడు, దాసరి సింహాచలం, బుడితిశ్రీను, గొట్టాపు వెంకట నాయుడు తదితరులు పాల్గొన్నారు.

1న మిజోరం గవర్నర్ హరిబాబు రాక

విశాలాంధ్ర - విజయనగరం : ఈ నెల 11వ తేదీన మిజోరం గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు కొత్తవలస రానున్నట్లు, శ్రీ గురుదేవా ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ ఆర్.జగదీష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ట్రస్టులో జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు, గవర్నర్ ఆదివారం ఉదయం 11 గంటలకు ట్రస్టుకు చేరుకుంటారని, 11.10కి వంద పడకల కేన్సర్ ఆసుపత్రికి (పేలియేటివ్ క్రిటికల్ కేర్‌సెంటర్) శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక ఆర్థోపెడిక్ ఆపరేషన్ థియేటర్‌ను ప్రారంభించి, అనంతరం జరిగే సభలో పాల్గొంటారని జగదీష్ తెలిపారు.

వైసీపీది అరాచక పాలన : మాజి ఎంపీపీ కంది చంద్రశేఖరరావు

విశాలాంధ్ర - దెంకాడ : మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఇదేం కర్మల రాష్ట్రానికి లో భాగంగా మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు ప్రతి గడపకు వెళ్లి వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు ప్రజలకు వివరిస్తూ వారి వద్ద నుంచి అభిప్రాయాలు తెలుసుకున్నారు. గతానికి ఇప్పటికీ తేడాను వారికి వివరించారు. గత ప్రభుత్వం లో ప్రజల లబ్ధి పొందిన వాటి గురించి వారి వద్ద ప్రస్తావిస్తూ వారు ఇప్పుడు పడుతున్న బాధలను అడిగి తెలుసుకుంటున్నారు. ఇకనైనా రానున్న 2024 లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకొని చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకొని మన రాష్ట్రాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

'ప్రతికూల భావోద్వేగాల'పై అవగాహన సదస్సు

దెంకాడ - విశాలాంధ్ర : ఎం.వి.జీ.ఆర్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 'ఆధ్వర్యంలో 'ప్రతికూల భావోద్వేగాలకు వ్యసనం నుండి బయటపడటం" అనే అంశంపై గురువారం ప్రేరణాత్మక చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఎం.వి.జీ.ఆర్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ మొదటి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. సమావేశానికి దీపక్ జీ, డా. ఎస్.వి.జి రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్, సి.ఎస్.ఈ విభాగం, గీతం విశ్వ విద్యాలయం రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరించారు. రిసోర్స్ పర్సన్, శ్రీ దీపక్ (ఈకం) సంస్థ గురించి, (ఈకం) సంస్థ వ్యవస్థాపకులు - ప్రీత జీ మరియు కృష్ణ జీ గురించి, ప్రపంచానికి వారి సహకారం గురించి వివరించారు. (ఈకం) అనేది అన్ని విశ్వాసాలు మరియు నేపథ్యాలకు చెందిన వ్యక్తులు సార్వత్రిక మేధస్సు లేదా దైవంతో కనెక్ట్ అయ్యే స్థలం అని, మీ ఉద్దేశాలను వ్యక్తీకరించడంలో సహాయపడేటప్పుడు అడ్డంకులు మరియు సమస్యలను పరిష్కరించే శక్తిని కలిగి ఉన్నారన్నారు. (ఈకం) సంస్థ ద్వారా దాదాపు 1000 గ్రామాలకు తాగునీటి సౌకర్యం కల్పించారని ఆయన చెప్పారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు కోపం, విచారం, ఆందోళన మరియు నిరాశ వంటి భావోద్వేగాలను ఎలా నియంత్రించాలో ఆయన నొక్కి చెప్పారు. అతను ఒత్తిడి, నిరాశ, భావోద్వేగ అసమతుల్యత మొదలైన వాటి గురించి విద్యార్థులకు ఆధ్యాత్మిక ధోరణిని కూడా ఇచ్చారు. ప్రతి రోజూ ధ్యానం చేయడం ద్వారా సంతోషకరమైన స్థితిని సాధించడానికి 6 దశలను సూచించారు మరియు సెషన్‌లో విద్యార్థులను ధ్యానం చేసేలా చేశారు. మొదటి సంవత్సరం విద్యార్థులందరూ మెడిటేషన్ మరియు మోటివేషనల్ టాక్ సెషన్‌లో చురుకుగా పాల్గొన్నారు.మరొక రిసోర్స్ పర్సన్, డా. ఎస్.వి.జి రెడ్డి ఇంజినీరింగ్ రంగంలో పని భారం మరియు ఒత్తిడిని అధిగ మించడానికి ఒత్తిడి నిర్వహణపై కొన్ని విధానాలను పంచుకుంటూ, ఇది మిమ్మల్ని సంతోషకరమైన వ్యక్తిగా చేస్తుందని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్, డాక్టర్ వై.ఎం.సి శేఖర్ విద్యార్థులను యోగా మరియు ధ్యాన సెషన్‌లలో క్రమం తప్పకుండా పాల్గొనమని ప్రోత్సహించారు మరియు విద్యార్థులు మరియు అధ్యాపకుల ప్రయోజనం కోసం కళాశాలలో ఈ రకమైన ప్రేరణాత్మక ప్రసంగాలను నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ సెషన్‌కు డీన్ ఆఫ్ స్టూడెంట్స్ ఎస్. మోహన్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్. షణ్ముఖరావు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు, సిబ్బంది, ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కంట్లో కారం జల్లి చైన్ స్నాచింగ్

విశాలాంధ్ర - పార్వతీపురంటౌన్ : కంట్లో కారం జల్లి చైన్ స్నాచింగ్ జరిగిన ఘటన గురువారం చోటు చేసుకుంది. పట్టణ ఎస్ఐలు ఫకృద్దీన్, అమ్మన రావులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని జగన్నాథపురం ముద్దువారి వీధికి చెందిన పంతులుగారి కామేశ్వరి ఇంటిలో వంట పనిచేస్తుడగా తన భర్త అన్నపూర్ణేశ్వరరావు ఇంటికి ఎవరైనా వస్తే చీటి ఇవ్వమని చెప్పి చీటీ ఇచ్చి పని నిమిత్తం బయటకు వెళ్లాడు. మద్యాహ్నం 2 గంటల సమయంలో నైటీ వేసుకుని ఓ మహిళ పచ్చి చీటీ కావాలని అడగగా కామేశ్వరి చీటీ కోసం వంటగదిలోకి వెళ్ళింది. ఆమె వెనుకే నైటీ వేసుకున్న మహిళ వెళ్లి వంట గదిలో ఉన్న కారం తీసుకుని కామేశ్వరి కంటిలో జల్లి మెడలో ఉన్న ఒకటిన్నర తులాల బంగారు చైను, టేబుల్ పై ఉన్న 3 వేల రూపాయల నగదు తీసుకుపోతుండగా ఆమె గట్టిగా కేకలు వేయగా పక్క ఇంటిలో ఉన్న ఆమె మేనత్త వచ్చింది. ఆమె కళ్ళలో కూడా కారం జల్లి పారిపోయింది. ఈ ఘటనపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, నిందితురాలిని సాధ్యమైనంత త్వరలో అరెస్టు చేస్తామని తెలిపారు.

9 నుంచి 14 వరకు శాఖాపరమైన పరీక్షలు : డీఆర్వో గణపతిరావు

విశాలాంధ్ర - విజయనగరం : ఈ నెల 9 నుంచి 14వ తారీఖు వరకు శాఖాపరమైన పరీక్షలు జరగనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు పేర్కొన్నారు. జిల్లాలో మూడు కేంద్రాల్లో జరగనున్న పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై గురువారం తన ఛాంబర్లో వివిధ శాఖల అధికారులు, పరీక్షా కేంద్రాల నిర్వాహకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అందరూ సమన్వయంతో వ్యవహరించి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, తగిన చర్యలు తీసుకోవాలని డీఆర్వో ఆదేశించారు. సంబంధిత శాఖలు నిర్వర్తించాల్సిన బాధ్యతలను ఈ సందర్భంగా వివరించారు. గాజులరేగలోని సత్యా ఇనిస్టిట్యూట్ ఆఫ్ కళాశాలలో, ఐయాన్ డిజిటల్ లో, బొబ్బిలి స్వామి వివేకానంద కళాశాలలో 12 దశల్లో పరీక్షలు జరుగుతాయని, అందరూ అప్రమత్తంగా ఉండి పరీక్షలను సజావుగా జరిపించాలని సూచించారు. ఈ సంద ర్భంగా పరీక్షల షెడ్యూల్‌ను వివరించారు. 9 నుంచి 14వ తేదీ వరకు ఆబ్జెక్టివ్ విధాన పరీక్షలు మూడు కేంద్రాల్లోనూ జరుగుతాయని, డిస్క్రిప్టివ్ పరీక్షలు బొబ్బిలి స్వామి వివేకానంద కళాశాలలో మాత్రమే జరుగుతాయని అభ్యర్థులు గమనించాలని సూచించారు. పరీక్షలు ఉదయం 9.00 నుంచి 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ప్రత్యేక కేటగిరీ కిందకు వచ్చే అభ్యర్థులకు అదనంగా మరో గంట సమయం కేటాయిస్తామని ఆయన స్పష్టం చేశారు. అభ్యర్థులు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడినా, నిబంధనలు అతిక్రమించినా, ఇతరులకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తించినా.. చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లైజన్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని పరీక్షల నిర్వహణను పర్యవేక్షించాలని సూచించారు. సమావేశంలో పరీక్షల విభాగం సూపరింటెండెంట్ మహేశ్, ఏపీపీఎస్సీ ప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులు, పరీక్షా కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తితో పాటు సామాజిక సేవా కార్యక్రమాలలో చుక్క శ్రీదేవి

విశాలాంధ్ర - సీతానగరం : ఉపాధ్యాయ వృత్తితో పాటు యూనియన్ కార్యక్రమాల్లోనూ, సామాజిక సేవా కార్యక్రమాలలో తనదైన సేవలు అందిస్తూ అందరి మన్ననలను పొందడం ఆనందంగా ఉందని కోట సీతారాంపురం మండల పరిషత్తు పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు చుక్క శ్రీదేవి తెలిపారు.గురువారం ఆమె పాఠశాలను విశాలాంధ్ర సందర్శన సమయంలో ఆమె తన సేవలను వివరించారు. పాఠశాల అభివృద్ధికీ నిరంతరం పనిచేస్తానని తెలిపారు. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.2009నుండి రాష్ట్ర ఏపీటీఎఫ్ మహిళా కౌన్సిలర్ గా ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. వృత్తితో పాటు ప్రవృత్తిగా బొబ్బిలి వికాస్ తరంగని ప్రజ్ఞ కో ఆర్డినేటరుగా, సాయి చంద్రిక సేవా సంస్థ అధ్యక్షరాలుగా, యంగ్ మెన్ హ్యాపీ క్లబ్ సభ్యురాలిగా, రచనా సమాఖ్య సభ్యురాలిగా పలు కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేస్తున్నట్లు చెప్పారు. అనాథ పిల్లల కోసం ఎప్పటికప్పుడు సహాయం చేస్తుంటా నని చెప్పారు. తమ కుటుంబ సభ్యుల పుట్టినరోజు, పెళ్లిరోజు తదితర కార్యక్రమాలను అనాథఆశ్రమాల్లో చేసు కుంటామని చెప్పారు.అధికారులు, ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు సహకారంతో మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆమె చెప్పారు.

దర్జాగా ఇసుక అక్రమ రవాణా

- ఇసుక రవాణాలో కాసులు కళ్ల చూస్తున్న వ్యాపారులు
- పట్టించుకోని అధికారులు
- ఇసుక ట్రాక్టర్ లోడు రూ.5 వేలు నుంచి రూ.6 వేలకు అమ్మకాలు

విశాలాంధ్ర - వేపాడ : మండలంలో అక్రమ ఇసుక రవాణా దర్జగా సాగు తుంది. మండలానికి చెరువులో ఉన్న అనకాపల్లి జిల్లా దేవరావల్లి మండలం కేంద్రాన్ని అనుకొని రైవాడలో గల శారదా నదికి నంబంధించిన తెనుగుపూడి, తారువ,తిమిరాం, కలిగొట్ల,సొంపురం తదితర ఇసుక రీచ్ ల నుంచి వేపాడ మండల కేంద్రానికి, మరికొన్ని గ్రామాలకు కొంతమంది ట్రాక్టర్ యజమానులు ఏటువంటి అనుమతులు లేకుండా ఇసుక ఆక్రమ రవాణా చేస్తూ ట్రాక్టర్ లోడుకి రూ.5వేల నుండి రూ.6వేల వరకు అమ్మకాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలంకి చెందిన ఒక వైకాపా నేతతో కమ్మక్కయి వేపాడ మండలాని చెందిన వైకాపా నాయకుడు అండతో జరుగుతున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ట్రాక్టర్ యజమానులు ఇసుక రీచ్ నుండి దేవరాపల్లి మండలంలో గల గ్రామాలలో చేపట్టే అభివృద్ధి పనులకు రవాణా చేస్తున్నట్టు అధికారుల నుండి అనుమతులు పొంది ప్రక్క జిల్లా అయిన విజయనగరం వేపాడ మండలానికి, తరలిస్తూ ఇసుక వ్యాపారమును కొనసాగిస్తున్నారు. ఇది ఇలా ఉంటే వేపాడ మండలంలోని వల్లంపూడి గ్రామానికి చెందిన ఓ చోటా నాయకుడు దేవరాపల్లిలో గల ఇసుక రీచ్‌ల నుండి ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేపట్టి అక్రమ అమ్మకాలను జరుపుతూ సొమ్ము చేసుకుంటున్నాడు. ఈ చోట నేత అధికార పార్టీకి చెందిన వాడు కావడంతో అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. రూ.3వేలకు ట్రాక్టర్ లోడు ఇసుకను తెప్పించి రూ.6 వేల వరకు అమ్మకం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇదంతా చాటుమాటుగా కాకుండా పట్టపగలే ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా అటు దేవరాపల్లి అధికారులు కానీ ఇటు వేపాడ మండల అధికారులు గానీ పట్టించుకోకపోవడం దారుణమని అంటున్నారు. రోజువారి లక్షల్లో జరిగే ఈ ఇసుక దందాకు అడ్డుకట్ట లేకుండా కొనసాగుతున్నా పాలకులు అధికారులు పట్టించుకోకపోవడంతో వారి అండదండలతోనే ఇసుక దందా కొనసాగు తుందని జనాలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా, అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండల అధికారులు వేపాడ మండల అధికారులు కళ్ళు తెరచి అక్రమ ఇసుక, రావాణాకు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు ముక్త కంఠముతో కోరుతున్నారు.

సచివాలయాల్లో అందుతున్న ఆధార్ సేవలు

విశాలాంధ్ర - బెలగాం : ప్రభుత్వ, ప్రైవేటు సేవలు పొందేందుకు ఆధారమైన ఆధార్ కార్డుల జారీ సేవలను ప్రభుత్వం పల్లె చెంతనే అందిస్తోంది. ఊరిలో ఉన్న సచివాలయాల్లో సేవలకు శ్రీకారం చుట్టింది. ప్రజలు ఎలాంటి వ్యయప్రయాసలకు గురికాకుండా సేవలను ముంగిటకు తెచ్చింది. సంక్షేమ పథకాలు, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలకు, విద్యాసంస్థల్లో ప్రవేశం, బ్యాంకుల్లో ఖాతాలు తెరవడం, మొబైల్ సిమ్ కార్డుల కోసం ఇలా ఏ అవసరానికైనా సరే ప్రస్తుతం ఆధార్ కార్డు అత్యంత కీలకంగా మారింది. పుట్టిన వెంటనే ఆధార్ నంబర్ కేటాయించేలా ఏర్పాట్లు సైతం జరుగుతున్నాయి. ఆధార్ కార్డు పొంది 10సంవత్సరాలు పూర్తయితే తగిన గుర్తింపు కార్డులతో ఆధార్ కేంద్రాలకు వెళ్లి వివరాలను నవీకరణ చేయించుకోవాలని యునిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యుఐడిఐ) ఇటీవలే ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఇంతవరకు పోస్టాఫీసు, బ్యాంకులు అందించే ఆధార్ సేవలను ప్రభుత్వం సచివాలయాల్లో అందిస్తోంది. ఆధార్ కార్డుల్లో తప్పుల సవరణ, కొత్త కార్డుల నమోదుకు గ్రామీణ ప్రజల ఇబ్బందులను తొలగిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. సచివాలయాల్లో ప్రత్యేకంగా ఆధార్ కేంద్రాలు నిర్వహిస్తోంది.

నిర్ణీత సమయంలో ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తాం : డీఎం నాయక్

విశాలాంధ్ర - పార్వతీపురం : ప్రభుత్వము ప్రకటించిన మద్దతుధరకు ధాన్యంను రైతులు విక్రయించాలని, నిర్ణీత సమయంలోగా రైతు భరోసా కేంద్రంనుండి మిల్లులకు వాహనాల ద్వారా తరలిస్తున్నట్లు జిల్లా పౌర సరఫరాల డిఎం ఎం. దేవుళ్ళ నాయక్ తెలిపారు.గురువారంఆయన గోడౌన్ తనిఖీ నిమిత్తం విచ్చేసిన సందర్భంగా విశాలాంధ్రతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో ధాన్యం కొనుగోలు ముమ్మరంగా జరుగుతున్నట్లు చెప్పారు. తేమ,నాణ్యత కొలిచే యంత్రాల పనితీరు ఆధారంగా ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల సిబ్బంది పరిశీలించి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు సాఫీగాజరుగుటకు అన్నిచర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలుపై రైతులకు కూడా పూర్తిఅవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మద్దతుధర కంటే తక్కువధరకు విక్రయించవద్దని ఆయన కోరారు.జిల్లాల్లోని అన్ని గుడౌన్లు తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు.ఒకటి రెండు రోజుల్లో లెవీ సేకరణ చేస్తామని చెప్పారు. ప్రభుత్వము ద్వారా కొనుగోలుచేసిన ధాన్యము నింపడానికి రైతులే గోనెసంచులను ఏర్పాటు చేసుకుంటే, ప్రతి 40కిలోల సామర్థ్యంగల గోనెసంచికి రూ.3.39పైసలు చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులకు ధాన్యం రవాణాఖర్చులు చెల్లించుటకు నిర్ణయించినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ధాన్యంరవాణా అంశాన్ని కాంట్రాక్టర్లకు అప్పగించడం జరిగిందని, అయితే రైతులధాన్యం కొనుగోలు నిబంధనలకు అనుగుణముగా కొనుగోలుకేంద్రాల ద్వారా కొనుగోలుచేసిన తరువాత రైస్ మిల్లులకు తరలించడానికి అయ్యే రవాణా చార్జీలు రైతులు భరిస్తే దానిని చెల్లిస్తామని ఆయన వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలను రైతులకు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. పార్వతీపురం డివిజన్లో 8 కిలో మీటర్ల వరకు ఒక మెట్రిక్ టన్నుకు రూ. 295 లు, పాలకొండడివిజన్లో మూడు వందలరూపాయలు స్లాబ్ ధర చెల్లించడం జరుగుతుందన్నారు. 8 నుండి 20 కిలో మీటర్లు వరకు ప్రతిఅదనపు కిలోమీటరుకు ఒక మెట్రిక్ టన్నుకు ఏడు రూపాయలు,20 నుండి 40కిలోమీటర్ల వరకు ప్రతి అదనపు కిలోమీటరుకు మెట్రిక్ టన్నుకు ఆరున్నరరూపాయలు, 40 నుండి 80 కిలో మీటర్లు వరకు ప్రతి అదనపు కిలోమీటరుకు మెట్రిక్ టన్నుకు 6 రూపాయలు, 80 కిలోమీటర్లు పైబడి ప్రతి అదనపు కిలోమీటరుకు మెట్రిక్ టన్నుకు 5.50 రూపాయలు చెల్లించడం జరుగుతుందని వివరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

కళాశాల సమయంలో అదనపు బస్సులు నడపాలి

విశాలాంధ్ర - రామభద్రపురం : మండల కేంద్రంలో ఉన్న ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద విద్యార్థులు కాలేజీలుకి పాఠశాలలకు వెళ్లడానికి అనేక అగ చాట్లు పడుతున్నారు. రామభద్రపురం జంక్షన్ కావడం వలన ఇతర గ్రామాల నుంచి విద్యార్థులు అధిక సంఖ్యలో కాంప్లెక్స్ కు వస్తారు. చాలామంది విద్యార్థులు బొబ్బిలి, సాలూరు పట్టణాలకు చదువు కొరకు నిత్యం వెలుతూ వస్తూ ఉంటారు. ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు పాఠశాలలకు, కాలేజీలకు వెళ్లే సమయం కావడం వలన విద్యార్థిని విద్యార్థులు ప్రమాదము అని తెలిసి కూడా బస్సు నుంచి వేలపడుతూ ప్రయాణం చేస్తున్నారు. దీనికి కారణం ఆ సమయంలో సరిపడిన బస్సులు లేకపోవడం వలన ఇలాగా ప్రయాణంచేయవలసి వస్తుందని విద్యార్థులు అంటున్నారు. పొరపాటున చేజారిపోతే ప్రాణాలు గాల్లో కలిసి పోతాయని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాలూరుకు చెందిన డిపో మేనేజర్ స్పందించి మరికొన్ని బస్సులను కాలేజీ సమయాలలో సాలూరు నుండిబొబ్బిలి కి బస్సులు నడిపించాలని కోరుచున్నారు. అలాగే బస్సులు సమయానికి రాకపోవడం వలన కొన్ని సందర్భాలలో పాఠశాలలకు కాలేజీలకు ఆలస్యంగా వెళ్ళవలసి వస్తుందని అంటున్నారు. విద్యార్థుల సమస్యలను డిపో మేనేజర్ గుర్తించి కాలేజీ సమయాలలో మరికొన్ని బస్సులు నడపాలని విద్యార్థులు కోరుచున్నారు.